www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



మేడారం మహాజాతర సందర్భంగా కుటుంబ సమేతంగా సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

యాదాద్రి భువనగిరి | గురువారం 29, జనవరి 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 244 | పేజీలు: 08 | వెల: 5/-

## సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ



- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు నోటీసులు జారీ
- 30న ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్,జనవరి28(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు

మిగతా 2లో..



- అజిత్ పవార్ విమాన ప్రమాదంపై కీలక అప్‌డేట్స్
- 8.30 గంటలకు బారామతిలో విమానం ల్యాండింగ్‌కు యత్నం
- పైలట్లకు రన్‌వే సరిగ్గా కనిపించక పయత్నం విఫలం
- విమాన ప్రమాదంతో డిప్యూటీ సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి



## మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

**ముంబై,జనవరి 28(వార్త వేదిక సూర్య):** మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు

మిగతా 2లో..

## రన్‌వే గుర్తింపులో పైలట్లు ఇబ్బంది

- ల్యాండ్ అయ్యేందుకు యత్నించగా ప్రమాదం
- డిజిసిఎ అధికారుల వెల్లడి

**ముంబై,జనవరి28(వార్త వేదిక సూర్య):** మహారాష్ట్రలో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక విషయాలను వెల్లడించింది.

మిగతా 2లో..

## రన్‌వేపై విజిబిలిటీ తక్కువతోనే ప్రమాదం

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి



**ముంబై,జనవరి28(వార్త వేదిక సూర్య):** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ.. ప్రాథమిక వివరాలనువెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో బారామతి విమానాశ్రయంలో విజిబులిటీ తగ్గినట్లు తేలిందని మంత్రి తెలిపారు. ల్యాండింగ్ సమయంలో రన్‌వే స్పష్టంగా కనిపిస్తుందా లేదా

మిగతా 2లో..

## వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది



- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

**న్యూఢిల్లీ,జనవరి28(వార్త వేదిక సూర్య):** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

మిగతా 2లో..



## బోధనలో నాణ్యత పెరగాలి

ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన

విద్యాశాఖపై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష

**హైదరాబాద్,జనవరి28(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో

మిగతా 2లో..



## నేను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు

అఫిడవిట్‌లో స్పీకర్‌కు వివరించిన దానం నాగేందర్

**హైదరాబాద్,జనవరి28(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యే వ్యవహారంలో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై, ఆయన స్పీకర్‌కు వినతిపత్రం అందజేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలను దానం నాగేందర్ ఘాటుగా ఖండిస్తూ, ఆ పిటిషన్‌ను కొట్టి వేయాలని స్పీకర్‌ను కోరారు. అఫిడవిట్‌లో దానం నాగేందర్ తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, అలాగే పార్టీ తనను సస్పెండ్ చేసినట్లు సమాచారమూ అధికారికంగా

మిగతా 2లో..


## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్



- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్స్‌డ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జనవరి28(వార్త వేదిక సూర్య):** ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంత వరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను

మిగతా 2లో..




## సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

- సరళంగా,సురక్షితంగా ఉండేలా చర్యలు

**న్యూఢిల్లీ,జనవరి28(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆధార్ యాప్‌ను లాంచ్ చేసింది. దేశ డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో దీనిని తీసుకొచ్చింది. ఈ కొత్త యాప్‌తో ఆధార్ సర్వీసులు మరింత సరళంగా, సురక్షితంగా, యూజర్ ఫ్రెండ్లీగా మారనున్నాయి.

మిగతా 2లో..


## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసులు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**ములుగు,జనవరి28(వార్త వేదిక సూర్య):** సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్‌లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ

మిగతా 2లో..




## చరిత్రలో నిలిచేలా మేడారంలో శాశ్వత వసతులు

- రూ.251 కోట్లతో మహాజాతర అభివృద్ధి పనులు
- రద్దీని తట్టుకునే క్యూ లైన్లు, శాశ్వత గద్దెలు, ఆధునిక వసతులు
- ప్లాస్టిక్ రహితంగా గద్దెల పరిసరాలు



**హైదరాబాద్,జనవరి28 (వార్త వేదిక సూర్య):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాత రగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర-2026ను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టింది. మొత్తం రూ.251 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులు పూర్తి అయ్యి భక్తుల మన్ననలు పొందుతున్నాయ్. భక్తుల సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు మాఘ పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ జాతరకు

మిగతా 2లో..



## నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

- రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి విజ్ఞప్తి మేరకు రాక

**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన సమ్మక్క సారలక్క జాతరకు గురువారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయల్ ఓరంగారు పాల్గొని పూజలు నిర్వహించను న్నారు. ఇటీవల హైదరాబాద్ లోని కన్హా శాంతి వనంలో జరిగిన గిరిజన గ్రామీణ వైద్య సహకారుల సదస్సులో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

మిగతా 2లో..

## కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- అభ్యర్థుల ఎంపికకు సమర్థత ఆధారంగా సర్వే
- పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో సాగుతున్నాం
- డీసీసీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్,జనవరి28(వార్త వేదిక సూర్య):** కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో అభ్యర్థుల ఎంపికకు 66 సీట్లలో సర్వే జరుగుతుందని.. ఎవరికివారు అంచనా వేసుకోండని ఆశావహులకు సూచించారు. బుధవారం

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# చరిత్రలో నిలిచేలా మేడారంలో శాశ్వత వసతులు

(మొదటి పేజీ తరువాయి)

'తెలంగాణ కుంభమేళా'గా విశేష ఖ్యాతి ఉంది. లక్షలాది కాదు? కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతర ఈసారి పునర్నిర్మాణ పనుల వల్ల మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ప్రతి జాతర సందర్భంగా తాత్కాలిక వసతులతో సరిపెట్టిన పరిస్థితికి భిన్నంగా, ఈసారి వందల ఏళ్లపాటు నిలిచేలా పూర్తి రాతి కట్టడాలతో





గద్దెల చుట్టు పునర్నిర్మాణం చేపట్టారు. ఆదివాసీ పెద్దలు, పూజారుల సంఘం సంపూర్ణ ఆమోదంతోనే ప్రభుత్వం ఈ పనులకు శ్రీకారం చుట్టింది.గద్దెల విస్తరణకు మాత్రమే రూ.101 కోట్లు. సుమారు 4,000 టన్నుల గ్రానైట్‌తో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా నిర్మించారు. 46 స్తంభాలతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకారం, 8 స్తంభాలతో వృత్తాకార గద్దె, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ పిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, జీవనశైలి, కోయ వంశ చరిత్రను శిల్పాల రూపంలో చెక్కించారు.

30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా రూపొందించిన ఈ శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్నతో పాటు ప్రకృతిలో మమేకమై జీవించే ఆదివాసుల జీవన వైవిధ్యాన్ని ప్రతిభింబించే పులి, జింక, ఏనుగు, నెమలి వంటి వన్యప్రాణుల ప్రతిరూపాలు చెక్కించారు. సుమారు 750 కోయ ఇంటి పేర్లు, 7,000కు పైగా శిల్పాలు గిరిజన చరిత్రను భావితరాలకు తెలియజేసేలా రూపొందించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని 60 అడుగుల నుంచి నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ, శాస్త్రీయ క్యూ లైన్లు, వాచ్ టవర్లు, సత్రాలు ఏర్పాటు చేశారు.

ఘార్కింగ్ సమస్య తలెత్తకుండా 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. తల్లుల ధర్శనానికి సకల ఏర్పాట్లు ? జనంరణ్యమైన ములుగు అటవీ ప్రాంతం మేడారం ఈ చేరే అన్ని రహదారులు వాహనాల రాకపోకలు, భక్తుల గుడారలతో ములుగు అటవీ ప్రాంతం.

ముఖ్యంగా తాడ్వాయి మదలం గత నెల రోజుల నుండి రద్దీగాగా మారింది. జాతర ముఖ్య గట్టలు ప్రారంబ మైనందున మేడారం జనారణ్యమైంది. గత జాతరకు సుమారు రెండు కోట్ల మంది భక్తులు హాజరవ్వగా, ఈసారి మూడు కోట్ల మంది వస్తారని అంచనా. గత నెల రోజుల నుండి దాదాపు 1 కోటి పైన భక్తులు సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో జాతర నిర్వహణ పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది.

21 శాఖల సమన్వయంతో 42,027 మంది అధికారులు, సిబ్బందిని విధులు నిర్వహిస్తున్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక అధికారులను నియమించారు. అన్నీ సెక్టార్ లకు వాకీ టాకీ లను ఏర్పాటు చేసి సెక్టార్ వారీగా ఏ ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తున్నారు. వైద్య సేవల కోసం 108 అంబులెన్సులు, బైక్ అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి ద్వారా ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తునారు. స్పెషలైస్డ్ డాక్టర్స్ మందులు అన్నీ అందుబాటులో ఉంచారు. అగ్నిమాపక, బృందాలు, జంపన్నవాగులో ఈతగాళ్లను మోహరించారు. జంపన్న వాగులో భక్తులు ప్రమాదం బారిన పడకుండా చర్యలు తీసుకున్నారు. డిజిటల్ యుగంలో మేడారం సమాచారాన్ని అంధిచేందుకు డిజిటల్ వేదికను జిల్లా యంత్రాంగం యెంచుకున్నది. భక్తుల సౌకర్యం కోసం మేడారం జాతర 2026 మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్ చాట్‌బాట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. భక్తులకు మేడారం జాతర పూర్తి సమాచారం డిజిటల్ ఎలాట్ ఫామ్ అందిస్తున్నారు.పార్కింగ్, వైద్య శిబిరాలు, టాయిలెట్లు, ఘాక్షా సేవలు, మిస్సింగ్ పర్సన్స్ వివరాలు ఒక్క క్లిక్‌తో తెలుసుకునే వెసులుబాటు కల్పించారు.

ప్రకృతే దేవత అన్న ఆదివాసీ తత్వానికి అనుగుణంగా ఈసారి ప్లాస్టిక్ రహిత మేడారం నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భక్తుడి పై వుందని మంత్రి సీతక్క కలెక్టర్ దివాకర పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పర్యవేక్షణలో, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సారథ్యంలో ఈసారి మేడారం మహాజాతరను ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతరకు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. మక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్ కుమార్ కేంద్ర మంత్రిని కలిసి సమ్మక్క సారలక్క జాతర ఆహ్వాన పత్రికను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించారు. అలాగే, ఈ జాతర ప్రత్యేకతను వివరించడంతో పాటు జాతర ప్రాశస్త్యతను చెప్పడంతో కేంద్ర మంత్రి తప్పకుండ జాతరలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి ఈ జాతరకు హాజరవుతున్నారు. హెలిప్యాడ్ ద్వారా ఉదయం మేడారం కు కేంద్ర మంత్రి చేరుకుంటారు. అక్కడ మంత్రి అడ్లూరి, కేంద్ర మంత్రిని ఆహ్వానం పలికి కేంద్ర మంత్రిని వెంటబెట్టుకొని సమ్మక్క సారలక్క దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

## సరికొత్త ఆధార్ యాప్ లాంచ్

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం దిల్లీలో డాక్టర్.అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ యాప్‌ను జాతికి అంకితం చేశారు. 2009లో ఇదే రోజున అంటే జనవరి 28న ఆధార్‌ను లాంచ్ చేశారు. ఈ యాప్ ద్వారా వెంటనే ఆధార్ వెరిఫికేషన్ చేసు కోవచ్చు. చిరునామా, మొబైల్‌నంబర్‌ను అప్‌డేట్ చేసుకునే సౌలభ్యం ఉంది. ఆధార్ కాంటాక్ట్ కార్డ్ ద్వారా అత్యంత గోప్యంగా కాంటాక్ట్ వివరాలను పంచుకోవచ్చు. ఎవరికైనా షేర్ చేసినప్పుడు మొత్తం వివరాలు కాకుండా అవసరమైనవి మాత్రమే కనిపించేలా ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలాంటి సంక్లిష్టత లేకుండా యూజర్లకు అందుబాటులోకి సేవలు ఈ యాప్ ద్వారా ఐదుగురి వరకు ప్రొ÷ల్ వివరాలు క్రియేట్ చేసుకోవచ్చు.

## బోధనలో నాణ్యత పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొపెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా మూఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆద ర్శంగా తీసుకోని భవిష్యత్‌లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చుని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ఃఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా , పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## రన్‌వే గుర్తింపులో పైలట్లు ఇబ్బంది

(మొదటి పేజీ తరువాయి)

'పైలట్ల నుంచి మేడే కాల్ రాలేదు. రన్‌వే గుర్తింపులో పైలట్లు ఇబ్బంది పడ్డారు. తొలి ప్రయత్నంలో రన్‌వే కనిపించకపోవడంతో.. కాసేపు విమానం గాల్లో చక్కర్లు కొట్టింది. రెండోసారి ల్యాండ్ అయ్యేందుకు యత్నించి విఫలమయ్యారు. కొద్దిసేపటి తర్వాత, రన్‌వే-11 ప్రవేశద్వారం దగ్గర మంటలు కనిపించాయి. రన్‌వే ఎడమ వైపున ప్రవేశద్వారం దగ్గర విమాన శిథిలాలు కనిపించాయి' అని డీజీసీఏ వెల్లడించింది. ఆపదలో ఉన్నప్పుడు పైలట్ల నుంచి మేడే కాల్ అనేది వస్తుంది. ఇక ఈ ఘటనపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ప్రాథమిక దర్యాప్తులో వెలుతురు సమస్యే కారణమని వెల్లడైనట్లు ఆయన తెలిపారు. విమాన ప్రమాదంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించామని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇక ఘటన విషయానికి వస్తే.. పవార్‌తో పాటు, ఆయన వ్యక్తిగత భద్రతా అధికారి విదీప్ జాదవ్, ఇద్దరు పైలట్లు.. సుమిత్ కపూర్, శాంభవి పాఠక్, ఒక్క పైలట్ అటెండెంట్ ఈ ప్రమాదంలో మరణించారు.

## రన్‌వేపై విజిబిలిటీ తక్కువతోనే ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

అని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ అధికారులు పైలట్లను ప్రశ్నించారని, రన్‌వే కనిపించడం లేదని వారు సమాధానం ఇచ్చినట్లు వెల్లడించారు. దీంతో భద్రతా కారణాల దృష్ట్యా విమానం కొంతసేపు గాల్లోనే చక్కర్లు కొట్టినట్లు ఆయన చెప్పారు. అనంతరం రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే సమయంలో మళ్లీ రన్‌వే కనిపిస్తుందా అని ఏటీసీ ప్రశ్నించగా, పైలట్లు సానుకూలంగా సమాధానం ఇచ్చారని, దాంతో ల్యాండింగ్‌కు అనుమతి ఇవ్వగా, ఆ క్షణాల్లోనే విమానం ప్రమాదానికి గురైందని తెలిపారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో లోతైన విచారణ చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పూర్తి వివరాలు సేకరించిన తర్వాత వాస్తవాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఇప్పటికే డీజీసీఏతో పాటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరోకి చెందిన ప్రత్యేక బృందాలు పుణెకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇదే అంశంపై డీజీసీఏ వర్గాలు కూడా స్పందించాయి. ల్యాండింగ్ సమయంలో రన్‌వేను స్పష్టంగా గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు తెలిపాయి. అయితే అత్యవసర పరిస్థితిని సూచించే మేడే కాల్స్ పైలట్ల నుంచి అందలేదని అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఘటనపై మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని, దర్యాప్తు పూర్తయ్యాకే ప్రమాదానికి గల అసలు కారణాలు తేలుతాయని అధికారులు చెబుతున్నారు.

## మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

(మొదటి పేజీ తరువాయి)

చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్‌ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ



అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

## వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పని చేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ... వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.

## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరిత గతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్ టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక్గ్‌ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ-విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.

విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్దితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటులో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమిషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటి కప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఐసిసిసిడైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

**తనకు అందలేదని స్పష్టం చేశారు. మార్చి 2024లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి హాజరైన విషయాన్ని అంగీకరించినప్పటికీ, అది పూర్తిగా వ్యక్తిగత హోదాలో జరిగినదేనని చెప్పారు. ఒక పార్టీ సమావేశానికి వ్యక్తిగతంగా హాజరవడమే ఫిరాయింపుగా పరిగణించడాన్ని ఆయన తప్పుబట్టారు. మీడియా కథనాల ఆధారంగా తాను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావించడం అనుచితమని, ఆ నిర్ధారణకు చట్టపరమైన ఆధారాలు లేవని చెప్పారు. అనర్హత పిటిషన్ రాజకీయ ప్రయోజనాల కోసం దాఖలు చేయబడిందని వాదించిన దానం నాగేందర్, పిటిషన్‌లో బలం లేదని, అందువల్ల దానిని కొట్టి వేయాలని స్పీకర్ కోర్టును కోరుతూ తన అఫిడవిట్‌ను ముగించారు.**

## కరీంనగర్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్ డీసీసీ ఆఫీసులో మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఆశావహులతో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు పొన్నం ప్రభాకర్. ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల వలె పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతున్నామని అన్నారు. ఇప్పటికే పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా ప్రజా పాలనపై ప్రజలు పాజిటివ్ గా ఉన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని.. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆర్టీసీకి 9 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు పంపిణీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ,ఉద్యోగాల నియామకాలు , సన్న వడ్లు బోనస్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, నియోజకవర్గనికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని అన్నారు. పోటీ చేసే ఆశావహులు వార్డుల్లో తిరుగుతూ బలోపేతం చేయాలని..టికెట్ ఎవరికి వచ్చినా..అందరూ కలిసి సమన్వయం చేసుకుంటూ గెలవాలని అన్నారు.

## సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి-ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది. మొత్తానికి 30వ తేదీన జరిగే విచారణ తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు దారితీసేలా కనిపిస్తోంది.






## స్టేజి నిర్మాణానికి శంకుస్థాపన

**- సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్**

**రామన్నపేట, జనవరి 28((వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం పల్లివాడ మాజీ సర్పంచ్ కంకణాల. నరసింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కంకణాల రంజిత్ రెడ్డి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 1,50,000తో స్టేజి నిర్మాణం కోసం ముందుకు రావడం మంచి విషయమని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక ఉపయోగపడుతుందని గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ హర్షం వ్యక్తం చేసినారు. బుధవారం రోజున స్టేజి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ శంకుస్థాపన చేసి, అనంతరం సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ కంకణాల రంజిత్ రెడ్డి తండ్రి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఒక చక్కని వేదిక నిర్మాణానికి ముందుకు రావడం చాలా అభినందనీయ విషయమని,

గ్రామ అభివృద్ధి తో పాటు విద్యాభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. సుధారాణి ఉపాధ్యాయులు రఘురామారెడ్డి మేడి. మధు కాన్సిరాం వెంకట్రాంరెడ్డి జయశ్రీ లలిత నాయకులు ఒకటో వార్డ్ మెంబర్ దండిగా పాండు, మాజీ ఉపసర్పంచ్ బెల్లి నరసింహ, దండిగా నాగరాజు,విజయ్, ఆరోరి లక్ష్మయ్య, దండిగా లక్ష్మయ్య, దండిగా ఉపేందర్, బెల్లి.ఆది తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

**రామన్నపేట,జనవరి 28(వార్తా వేదిక సూర్య):**

రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి అఓఖీఈ చెక్కును లబ్దిదారుడు ముక్కముల రమేష్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ



అధ్యక్షుడు ఏటేల్లి పరమేష్, మాజీ సర్పంచ్ బొడిగే చంద్రకళ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకింది నాగిరెడ్డి,ముక్కాముల పాపయ్య గారు తాడూరి సైదులు, నర్సిరెడ్డి బొడిగే రమేష్,గోగు సైదులు, కన్నీబోయిన సైదులు, పబ్బతి జాంగిర్ ,తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తు పనులు చేయించిన జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి

**వలిగొండ, జనవరి 28(వార్తా వేదిక సూర్య):** వలిగొండ మండలం పరిధిలోని అర్రూరు గ్రామ పంచాయతీ అర్రూరు నుండి జంగారెడ్డిపల్లి దుర్గమ్మ గుడి వరకు



ఉన్న మట్టి రోడ్డులో ఉన్న కంప చెట్లను బుధవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి తన సొంత నిధులతో జెసిపి మరియు డోజర్ తో మరమ్మత్తు పనులు చేయించారు. రోడ్డు ప్రక్కన గుంపుగా ఉన్న చెట్లపొదలను తొలగించినందుకు రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవం



**మోత్కూరు, జనవరి 28(వార్తా వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురంలోని శ్రీ ప్రసన్నఅంజనేయ స్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సవం బుధవారం నాడు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహ వాచనం, అభిషేకం, హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ దాతలు, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు ఛైర్మెన్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, జనవరి 28(వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే మోత్కూరు ఛైర్మెన్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ దక్కుతుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నాడు మోత్కూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే కాకముందు రోడ్లన్నీ గుంతలు గుంతలుగా ఉండేవని, తాను ఎమ్మెల్యే గెలిచాక మోత్కూరు రోడ్డును సి.సి. రోడ్డుగా మార్చి. పూర్తి చేశానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన మహిళలకు,ఉచిత బస్సు, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు , రేషన్ కార్డులు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేశామని, ఆ సంక్షేమ పథకాలే నేడు మోత్కూరు మున్సిపల్ లో ఉన్న 12 వార్డులకు 12 వార్డులు కాంగ్రెస్ పార్టీనే గెలుస్తుందని చెప్పారు. ఈ వార్డులలో పోటీ చేసేది 12 మంది నేనని ఆశావహుల సంఖ్య ఎక్కువ ఉందన్నారు. తాను అన్ని వార్డులలో సర్వే చేయించానని, ఆ సర్వే ఆధారంగా పార్టీ టిక్కెట్లు ఇస్తామని , కాంగ్రెస్ పార్టీ కోసం అధికారం లేకపోయినా పదేళ్లుగా కష్టపడ్డ కార్యకర్తలకు, నాయకులకు నామిటెడ్ పోస్టులు, ఇతర రూపంలో వారికి న్యాయం చేస్తామన్నారు.. తాను సామాన్య కుటుంబం నుంచే వచ్చానని టికెట్ రాని వారందరూ అధైర్య పడవద్దని, ఏ సమస్య ఉన్న తనకు నేరుగా దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. రాజన్నగూడెంబిబిమోత్కూరులో



త్వరలో పూర్తి చేస్తామన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ కి 15 కోట్ల రూపాయలు మంజురైయ్యాయని, ఈ నిధులతో మోత్కూరును సుందరీ కరుణ చేయడమే తమ లక్ష్యమన్నారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో తనలాంటి ఉద్యమకారులను బ్రష్టు పట్టించాలని, ఒక ఉద్యమకారునిగా తనను గుర్తించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందన్నారు.నేడు ఆ బి.ఆర్.ఎస్. పార్టీలో చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్లుగా కేసీఆర్ కూతురు కవిత, ఒక వైపు అల్లుడు హరీష్ రావు, కొడుకు కేటీఆర్ , సంతోష్ రావు మరో వైపు ఉన్నారని పేర్కొన్నారు. కత్తి, కలం కాంగ్రెస్ కార్యకర్తలపైనే ఉందని ,ఛైర్మెన్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా ఆ దిశగా కాంగ్రెస్ శ్రేణులు వార్డుల వారీగా కేటాయించిన అభ్యర్థుల మద్దతుగా కలిసికట్టుగా శాయ శక్తులుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పట్టణ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అధ్యక్షత వహించగా జరిగిన కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు పైళ్ల



సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మి నర్సింహ్మా రెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మాజీ ఎంపిటిసిలు ముద్దం జయశ్రీ, కురుమిళ్ల ప్రమీల, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నేపు పద్మ, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మ, గనగాని నర్సింహ్మ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సమీర్ స్థానిక నాయకులు పోలినేని స్వామి రాయుడు, బద్దం నాగార్జున రెడ్డి, పల్లపు సమ్మయ్య, పులిపల్పుల లెనిన్ , సుంకిశాల అనిల్, కోమటి జనార్ధన్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరియు స్కూల్ సమస్యలపై ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలను సందర్శించిన ఏం ఎన్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**నారాయణపేట, జనవరి 28(వార్తా వేదిక సూర్య):**

నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండలం, కంసాన్ పల్లి గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలను 12 వ వార్డ్ మెంబర్ హరిజన్ మల్లప్ప కొడుకు ఏం ఎన్ ఎస్ మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ చక్రవర్తి గారు సభ్యులు జగదీష్, మాల పెద్ద వెంకటప్ప, మాస్టర్ మల్లేష్, మాల రమేష్ కేకే, పి సాయి మరియు మాల రాము తదితరులు కలిసి సందర్శించడం జరిగింది.

మొదట ప్రాథమిక పాఠశాలకు వెళ్లి అక్కడ ఐదవ తరగతి విద్యార్థులతో మేము మాట్లాడడం జరిగింది. వారికి టీచర్స్ రెగ్యులర్గా వస్తున్నారా..? అలాగే క్లాసులు రోజు జరుగుతున్నాయా..? మరియు మీకు ఆహారం మంచిగా వండుతున్నారా..? ఇంకా ఏవైనా సమస్యలు మీకు ఉన్నాయా..? అని విద్యార్థులను అడిగాము. విద్యార్థులందరూ మాకు మా టీచర్స్ రోజు మా స్కూల్ కి వస్తారు. రోజు మాకు క్లాసులు చెప్తారు. మాకు మధ్యాహ్నం భోజనం కూడా బాగానే పెడుతున్నారు. మాకు ఎలాంటి సమస్యలు లేవు అని చెప్పడం జరిగింది. తర్వాత ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మేడంని మరియు టీచర్స్ ని కలిసి మాట్లాడడం జరిగింది, ప్రస్తుతం కంసాన్ పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 170 విద్యార్థులు ఉన్నారు అని చెప్పడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితం 250 విద్యార్థులు ఉన్న పాఠశాలలో ప్రస్తుతం 170 విద్యార్థులకు ఉండడానికి గల కారణాలను మేము అడగడం జరిగింది. వారు విద్యార్థుల శాతం తగ్గడానికి కొంత తల్లిదండ్రులు కారణము అని చెప్పడం జరిగింది. వారికి మేము పాఠశాలలో ఎలాంటి కార్యక్రమాలు జరిగినా విద్యార్థులను మంచిగా ప్రిపేర్ చేసి గొప్పగా ప్రజెంటేషన్ ఇచ్చే లాగా మరియు తల్లిదండ్రులను ఆకర్షితులుగా చేసే మంచి స్కిల్స్ ని మరియు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ లాంటివి



వాటితో పాటు విద్యని క్రమశిక్షణ, క్రమం తప్పకుండా బోధించాలని మేము చెప్పడం జరిగింది. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలకు ఉన్న సమస్యలు కూడా చెప్పారు. అందులో ఒకటి యూకేజీ క్లాస్ ప్రారంభించడానికి క్లాస్ రూమ్ ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తారని తెలియజేశారు. అలాగే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కొరత కూడా ఉన్నది.ఈ ఉపాధ్యాయ సమస్యని కూడా ప్రభుత్వానికి తెలియజేయాలని చెప్పడం జరిగింది. తర్వాత గ్రామంలోని ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ పదవ తరగతి విద్యార్థులను మీకు క్లాసులు మంచిగా జరుగుతున్నాయా..? మీ టీచర్స్ రెగ్యులర్గా స్కూల్ కి వస్తున్నారా..? మీకు ఫుడ్డు మంచిగా అందిస్తున్నారా..? వేరే ఏదైనా సమస్య ఉందా..? అని అడగడం జరిగింది. అక్కడ కూడా విద్యార్థులు మాకు ఎలాంటి సమస్యలు లేవు అన్నయ్య మా సార్ వాళ్ళు రెగ్యులర్గా వచ్చి క్లాసులు చెప్తున్నారు అని చెప్పడం జరిగింది. తర్వాత ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సార్ మరియు స్టాప్ టీచర్స్ ని కలిసి మాట్లాడడం



జరిగింది. వారికి కూడా విద్యార్థులకు సరైన క్రమశిక్షణ మరియు మోటివేషన్ డెవలప్మెంట్ స్కిల్స్ అలాగే విద్య నైపుణ్యత గురించి నేర్పించాలని పదవ తరగతి పర్సంటేజ్ ని పెంచాలని మేం కోరడం జరిగింది. ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మాకు ల్యాబ్ కు సంబంధించిన పరికరాలు మొత్తం వచ్చాయి కానీ దానికి ల్యాబ్ రూమ్ లేకపోవడంతో అలాగే ఉంచడం జరిగింది. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు అలాగే ముఖ్యంగా మహిళా విద్యార్థులకు వాష్ రూమ్స్ (టాయిలెట్స్) ఇబ్బంది చాలా ఉంది అని చెప్పడం జరిగారు.

కాబట్టి ఈ విషయాన్ని మేము కూడా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పాఠశాల మరియు విద్యార్థుల సమస్యలు పరిష్కార మార్గంగానికై పనిచేస్తామని తెలియజేయడం జరిగింది.

# 12వ వార్డ్ భీమ్ నగర్ కాలనీలో డ్రైనేజీ కాలువలు, నీటి సమస్యను పరిష్కరించండి

**నారాయణపేట, జనవరి 28(వార్తా వేదిక సూర్య):**

నారాయణపేట జిల్లా, దామరగిద్ద మండలం, కంసాన్ పల్లి గ్రామంలోనీ 12 వ వార్డ్,భీమ్ నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరియు ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ కాలువలు కూడా శిథిలావస్థకు చేరి మురుగు నీరు సరిగ్గా పారక, గుంతలు గుంతలు ఏర్పడి, మురుగునీరు మలచి దోమల పెరుగుదలకు ఆవాసంగా నిలుస్తున్నాయి. మరియు కాలనీలో కొన్ని ఇళ్లకు డ్రైనేజీ కాలువలు లేక వాళ్లు వాడిన నీరు రోడ్లపైనే ఆగి ప్రజలకు నడవడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి కాలనీ ప్రజలు ఈ విషయాన్ని ఆ వార్డ్ మెంబర్ దృష్టికి తీసుకువెళ్లగా తను వాళ్ళందర్నీ తీసుకొని కంసాన్ పల్లి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ మంగు సుశీలమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి జగన్మోహన్ మరియు దామరగిద్ద మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగు శ్రీను దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యల పరిష్కారానికై మెమొరండం అందజేయడం జరిగింది. అలాగే వేసవికాలం రానున్నది కాబట్టి నీటి సమస్య మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉన్నది అందుకనే వీలైనంత త్వరగా నీటి సమస్యను పరిష్కరించాలని తెలియజేశాము.

మాకు సమాధానంగా వారు ఇలా చెప్పడం జరిగింది.



నూతన పాలకవర్గం వచ్చింది కాబట్టి, ప్రస్తుతము మన గ్రామ పంచాయతీకి నిధులు ఇంకా రాలేదు అలాగే మా పై ఉన్న అధికారులను అడిగి నిధులను తెప్పించుకొని మీ సమస్యలను ఒకటి ఒకటిగా పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. ఇందులో ముఖ్యంగా నీటి సమస్యను ముందుగా పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సమస్యల పరిష్కారానికి వార్డు మెంబర్ హరిజన్ మల్లప్ప తనయుడు అశోక్ చక్రవర్తి మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. మరియు నల్ల మొగులప్ప, మాల పెద్ద వెంకటప్ప, యచ్చం మల్లప్ప, జగదీష్, యం రమేష్ కేకే, మాస్టర్ మల్లేష్, మాల వెంకటేష్ ఆర్టీసీ, చర్లపల్లి భీమ్మా, పి సాయి మాల పరశురాం, మరియు మాల రాము. మొదలైన వారు వెళ్లి మెమొరండం ఇవ్వడం జరిగింది.

# కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో "చర్చా కార్యక్రమం"

**ఎల్ బి నగర్, జనవరి 28(వార్త వేదిక సూర్య):**

వనస్థలిపురం డివిజన్ పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తమ కాలనీ సమస్యలపైన నిర్వహించిన "చర్చా కార్యక్రమం"లో స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు. దానిలో బాగంగా కాలనీలో అక్కడక్కడ కరెంట్ సమస్య, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కుక్కల సమస్య




మరియు సీసీ కెమెరాల సమస్య లాంటివి పరిష్కరించాలి అని కోరారు. ముఖ్యంగా రోడ్డు నంబర్లు 1 నుండి 3 వరకు పూర్తిగా దెబ్బతిన్నాయని నూతన రోడ్లు వేయాలని మనవి చేశారు. అలాగే ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు కావడం జరిగింది అని అట్టి ట్రాన్స్ఫార్మర్స్ నిర్మాణంలో బాగంగా పక్కన ఉన్న ఇతర స్థల యజమానులు అభ్యంతరం తెలపడంతో అట్టి ట్రాన్స్ఫార్మర్స్ నిర్మాణం ఆగిపోయింది




అని అన్నారు. అలాగే నూతన పార్కు నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీరు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. కరెంటు సమస్య లేకుండా మరొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయిస్తానని, కాలనీ కమ్యూనిటీ హాల్ విస్తరణ కోసం పక్క లేఔట్ వాళ్లని రిక్వెస్ట్ చేసి సహకరిస్తానని అన్నారు. రేడియో స్టేషన్ దగ్గర రోడ్డు మార్గానికి మరియు రోడ్డు విస్తరణకు కూడా సహకరిస్తానని, అలాగే ట్రాఫిక్ సమస్యను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి త్వరలోనే చుట్టూ పక్కల కాలనీ వాసులతో మరియు అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గంలో ప్రతి సమస్యపైన నాకు అవగాహన ఉంది అని త్వరలోనే ప్రతి ఒక్కటి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నూతన రోడ్లు కూడా మంజూరు చేస్తామని అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్, దూసరి మధుగౌడ్, నవీద్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస రావు, కోశాధికారి విజయ్ కుమార్, ఉపాదక్షులు ఆంజనేయులు, సయ్యద్ జాహీద్ అలీ, మల్లేశ్, జాయింట్ సెక్రటరీ రఘుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**మున్సిపాలిటీలలో సజావుగా నామినేషన్ల స్వీకరణ**

**మోత్కూరు, జనవరి 28(వార్తా వేదిక సూర్య):** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలాలు చేయడానికి వచ్చే సమయంలో వారికి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ ఆదేశించారు. బుధవారం నాడు ఆయన మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో నడుస్తున్న నామినేషన్ల స్వీకరణను ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 6 మున్సిపాలిటీలలోని నామినేషన్ కేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందన్నారు. నామినేషన్ల కౌంటర్లు, హెల్ప్ డెస్క్ భద్రత ఏర్పాట్లు మౌళిక సోదరులపై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈనెల 30 సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా




అనుసరించి నామినేషన్లను స్వీకరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు ఆపిడవిట్ ఆస్తులు బాధితుల వివరాలు క్రిమినల్ కేసుల సమాచారం, అవసరమైన ఫీజు, రసీదులతో అన్ని పత్రాలను సమగ్రంగా ఉన్నప్పుడే నామినేషన్లను స్వీకరించాలని స్పష్టం చేశారు. నామినేషన్లలో ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించేలా అవగాహన కల్పించాలన్నారు.

నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులు గుంపులుగా ఉండకుండా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తేదీలను కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని ఎన్నికల ప్రక్రియ కౌంటింగ్ వరకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్, తహశీల్దార్ పి.జ్యోతి, ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సిఐ సి. వెంకటేశ్వర్లు ఏఎస్ఐ వెంకన్న తదితరులు ఉన్నారు.

# సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్ ప్రారంభించిన సుధీర్ రెడ్డి

**ఎల్ బి నగర్, జనవరి 28(వార్త వేదిక సూర్య):** సినీ నటి, మిస్ ఇండియా సౌత్ విన్నర్, సోషల్ వర్కర్ అండ్ ఫౌండర్ సుప్రియ పిళ్ళైస్ ఏర్పాటు చేసిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్







గ్రాండ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే డి సుధీర్ రెడ్డి హాజరై కిచెన్ గ్రాండ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త, కిచెన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా భోజన సదుపాయాల ఏర్పాటు ప్రజలకు మరింత చెరువుగా అయ్యిందని, ఎల్బీనగర్, దిల్సుఖ్ నగర్, కొత్తపేట దగ్గరలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సుప్రియ పిళ్ళైస్ కిచెన్ ద్వారా మంచి నాణ్యతతో కూడిన భోజనం, 4ఏ.ఎం బిర్యానీ సదుపాయాలు కల్పించి తక్కువ ధరలతో అందించడం చాల సంతోషకరమని అన్నారు. చైతన్యపురి కార్పొరేటర్ రంగ నర్సింహా గుప్త మాట్లాడుతూ నిత్యం రద్దీ గల ప్రాంతం, వ్యాపారులకు, చిరువ్యాపారస్తులకు, కార్మికులకు, వివిధ రకాల అయిన ప్రజలకు మంచి నాణ్యతతో కూడిన భోజనం అందించడం అది కూడా తక్కువ రేట్లకే అందించడం చాల గొప్ప విషయం అని అన్నారు. నూతనంగా ప్రారంభించిన సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ మరింతగా అభివృద్ధి చెందాలని వారికి పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

4ఏఎం బిర్యానీ, వెజ్ మీల్స్, నాన్ వెజ్ మీల్స్ అలాగే విభిన్న రకాల రుచులతో ప్రత్యేకమైన ఆఫర్స్ తో సుప్రియ పిళ్ళైస్ కిచెన్ గ్రాండ్ నిర్వాహకురాలు సుప్రియ పిళ్ళైస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యాద శంకర్, తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, ఒగ్గు బీరప్ప, రవి ముదిరాజ్, బొగ్గారపు శరత్ చంద్ర, బొగ్గారపు వరుణ్, హోటల్ నిర్వాహకులు కంటెంట్ క్రియేటర్, కో ఫౌండర్ రాజా పిళ్ళై, ఫిలిం యాక్టర్, కో ఫౌండర్ కానుకుంట్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం


**వలిగొండ, జనవరి 28((వార్తా వేదిక సూర్య):** వలిగొండ పట్టణానికి చెందిన బత్తిని యాదగిరి ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇటీవల జరిగిన హనుమాపురంలో రోడ్డు యాక్సిడెంట్ ప్రమాదంలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో పాటు వెన్నుపూసకు దెబ్బ తగిలి, పక్కటెముకలు విరిగాయి. ఈ ప్రమాదంతో ఆయన పని చేయలేని పరిస్థితి ఏర్పడటంతో కుటుంబ జీవనం కష్టాల్లో పడింది. చికిత్స కోసం భువనగిరిలో ఉంటున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత స్పందించి, ఏజేఆర్ టీం సభ్యులను యాదగిరి ఇంటికి పంపించి రూ.5,000/- నగదు ఆర్థిక సాయం అందజేశారు.

# మోత్కూరులో మొదటి రోజు 3 నామినేషన్ల స్వీకరణ


**మోత్కూరు, జనవరి 28(వార్తా వేదిక సూర్య):** మోత్కూరు పురపాలక సంఘ పరిధిలో రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా బుధవారం నాడు 3 , 4, 12 వార్డుల నుంచి ఒక్కొక్క నామినేషన్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి వేసినట్లు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలిరోజు 12 వార్డులలో మూడు నామినేషన్లు వచ్చాయని పేర్కొన్నారు. 3వ,వార్డు నుంచి సుల్తాన్ మనోజ్ కుమార్, 4 వార్డు నుంచి కస్తూరి జ్యోతి, 12వ వార్డు నుంచి మెంట రమణ నామినేషన్ వేసినట్లు తెలిపారు.

# భారాస నుంచి భాజపాలో చేరిక....

**మోత్కూరు,జనవరి 28(వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బారాస యువజన విభాగం చెందిన గుమిడేల్లి పరుషరాములు తన 20మంది అనుచరులతో చెందిన బారాస కు రాజీనామా చేసి బుధవారం



నాడు మోత్కూరుకు వచ్చిన భాజపా నియోజవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య సమక్షంలో భాజపాలో చేరారు. ఈ సందర్భంగా రామ చంద్రయ్య మాట్లాడుతూ మోత్కూరు మున్సిపాలిటీలోని. ఉన్న 12 వార్డులకు భాజపా పోటీ చేసి మున్సిపల్ ఛైర్మన్ పీఠంపై కాషాయ జెండా ఎగరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ భాజపా అధ్యక్షురాలు చాడ మంజులా రెడ్డి, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, పోచం సోమయ్య, ఎడ్ల రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి జినుకల దశరథ , స్థానిక నాయకులు తీగల శ్రీధర్ గౌడ్, మరాఠి విజయలక్ష్మి, బద్దం మహేందర్ రెడ్డి, పత్తి శివ, చంద్రమౌళి, సత్యనారాయణ, అంజయ్య, మధు, ఏశబోయిన రమణ, బెల్లంకొండ ఆంజనేయులు, సత్యనారాయణ పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం), జనవరి 28 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పలు అభివృద్ధి



పనులు కు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సర్వేపల్లి గ్రామంలో వాటర్ ఫిల్టర్, మహిళ సంఘం భవనం శంకుస్థాపన, హనుమాన్ దేవాలయంలో వార్షికోత్సవం, కొరటికల్ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపన,గౌడ సంఘం భవనాన్ని,పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన,ఉప్పలపాడు గ్రామంలో బీసీ కమిటీ హాల్,అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన,టి.రేపాక గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి, సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు.

ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు, సర్వేపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి,కొరటికల్ సర్పంచ్ సుశీల హన్మంత్ గౌడ్,పోతిరెడ్డి పల్లి సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్,ఉప్పలపహాడ్ సర్పంచ్ చిన్నం బీరప్ప, టి.రేపాక సర్పంచ్ బండ శ్రీను,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,ప్యాక్స్ ఛైర్మన్ ,ఎమ్మార్వో, ఎంపీడీఓ,ఎంపీఓ,గ్రామ పంచాయతీ కార్యదర్శి లు,మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు ,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గడపగడపకు భారత రాజ్యాంగం

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గడప గడపకు భారత రాజ్యాంగం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 27న ఘట్కేసర్ శివారెడ్డి గూడకు చెందిన, బైపాస్ రోడ్డు లోని ఎంబిఆర్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నిర్వాహకులు రాజు,కి





ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, ఉపాధ్యక్షుడు మేకల పద్మారావు, భారత రాజ్యాంగం పుస్తకం బహుకరించడం జరిగింది. ఈ పుస్తకం తీసుకున్న వారు మరో ఇద్దరికి రాజ్యాంగం పుస్తకాలు బహుకరించాలనే ఆర్గనైజేషన్ నిబంధనల మేరకు ఎంఆర్‌పి ఎస్ వ్యవస్థాపకుల మంద కృష్ణ మాదిగ, కీ రాజు,తన కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ పుస్తకం బహుకరించారు.

ఇంతితో ఆపకుండా ఇదే స్ఫూర్తి ఆర్గనైజేషన్ నుండి రాజ్యాంగం పుస్తకాలు అందుకున్న వారు మరో ఇద్దరికి తగ్గకుండా పంపిణీ చేస్తారని, ఇలా రాష్ట్ర వ్యాప్తంగా చేరే విధంగా మిత్రులు చొరవ తీసుకుంటారని కోరుకుంటున్నాను.






# ఉత్తమ సేవలు అందించిన సుధీర్ కుమార్‌ని సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేసిన కలెక్టర్

**భువనగిరి, జనవరి 28(వార్తా వేదిక సూర్య):** 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గతంలో పనిచేసి సంగారెడ్డి సర్కిల్‌కు బదిలీపై వెళ్లిన సూపరిండెంట్ ఇంజనీర్ రాయురాల సుధీర్ కుమార్ యాదాద్రి భువనగిరి జిల్లాలో చేసిన సేవలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందజేశారు .నిబద్ధతతో పనిచేసి ఉత్తమమైన సేవలను అందించిన అధికారులను గుర్తించి ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రం అందజేయడం చాలా గర్వించదగ్గ విషయమని పలువురు అభినందించారు .

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయుత

**మోత్కూరు, జనవరి 28(వార్తా వేదిక సూర్య):** మండలంలోని దాచారం గ్రామంలో నిరుపేద సాంబారు అనసూయ బుధవారం నాడు ఆకాల మృతి చెందారు. ఆమె ఆకాల మృతి పట్ల స్థానిక సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన అనసూయ



కుటుంబ సభ్యులకు సర్పంచ్ జ్యోతి 5000 రూపాయాలను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భీమనబోయిన అయిలయ్య మాజీ ఉపసర్పంచ్ మంగపండ్ల ధనమ్మ ,మల్లయ్య వార్డు సభ్యులు మర్రి విగ్నేశ్వరి, అంతటి సంతోష్ శ్రీరాముల నరేష్ తొగరు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# మేరా భారత్ మహాన్ ఇండియన్ అచీవర్ 2026 అవార్డు...


**మోత్కూరు, జనవరి 28(వార్తా వేదిక సూర్య):** మండలంలోని పాటిమట్ల గ రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో విస్తృత సేవలు అందిస్తున్న పనితీరును గుర్తించి సిరాజ్ డాన్స్ ,ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదారాబాద్ భాస్కర్ ఆడిటోరియంలో బుధవారం నాడు ఆ సంస్థ అధ్యక్షుడు




ఉదయ్ కుమార్ రెడ్డి ఉపాధ్యక్షుడు మనోజ్ కుమార్ రెడ్డి లకు మేరా భారత్ మహాన్ ఇండియన్ అవార్డు 2026 అవార్డును అందించి ఘనంగా సత్కరించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి తమకు ఈ అవార్డు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.తమతో పాటు మరో 10 మందికి ఫౌండేషన్ సభ్యులకు ఈ అవార్డు రావడం అందుకున్నట్లు ఉదయ్ కుమార్ తెలిపారు.

# ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వల్లమల్ల రఘుపతి

**వలిగొండ:జనవరి 28(వార్తా వేదిక సూర్య):** పంచాయతీరాజ్ దేవరకొండ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లికి చెందిన వల్ల మల్ల నరసయ్య సాయమ్మ ల ప్రథమం పుత్రుడు 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైనారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు.





## మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆత్మకూరు(ఎం),జనవరి 28(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పోతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు .ఈ కార్యక్రమం లో సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్, ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ మెట్టు లలిత,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎడమ మోహన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్సీగుట్టలో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్ జనవరి 28(వార్త వేదిక సూర్య):** పార్సీగుట్టలో మంచినీటి సరఫరా సామర్థ్యం తక్కువగా ఉన్నదని స్థానికులు కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జలమండలి అధికారులతో పర్యటించారు మంచినీటి




సరఫరా జరుగుతున్న సమయంలో పైపులైన్లు, వాల్వులు, నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేసి సమస్యకు కారణాలు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్థానికులకు తగిన మోతాదులో నీరు అందేలా తక్షణ చర్యలు తీసుకొని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రజల మౌలిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని, నీటి సరఫరా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కారం చూపుతామని ఆమె తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు,ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి జనవరి 28 ( వార్త వేదిక సూర్య):**

షేక్‌పేట ఓయూ కాలనీలోని శ్రీ శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆల






యాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను బలపరుస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

## రాజేంద్రనగర్‌లో వనదేవతల పూజలకు ఎమెల్యే ప్రత్యేక పూజలు

**మైలర్‌దేవ్‌పల్లి జనవరి 28 (వార్త వేదిక సూర్య):**

రాజేంద్రనగర్ పరిధిలో సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధతో, ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధను అలవర్చుకోవాలి. ప్రజలకు అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి. మేడారం జాతర తరహాలో, రాజేంద్రనగర్‌లోనూ వనదేవతలను కొలుస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. మేడారానికి వెళ్లలేని నగరవాసులు కూడా



ఇక్కడ జరిగే జాతరలో పాల్గొనగలరు. ఇలాంటి ఉత్సవాలు మన ప్రాంతంలో జరుగడం సంతోషకర విషయం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక గిరిజన సాంప్రదాయాలను భక్తులు అనుసరిస్తూ, జాతర ఉత్సవాలు స్థానిక సాంప్రదాయం ప్రకారం ఘనంగా జరుపుకుంటున్నారు.

# 2028 లో జరిగే శాసనసభ ఎన్నికలలో బీసీనే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి

- బిఆర్ఎస్ గడిల పాలనతో ప్రజలకు అన్యాయం చేసింది
- కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేయడమే కాకుండా మరోసారి రిజర్వేషన్ పేరుతో మోసం చేసింది
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్




**నల్లగొండ, జనవరి 28 (వార్తా వేదిక సూర్య):**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ సమక్షం లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డులకు చెందిన యువకులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో 78 ఏళ్ల తర్వాత మెజార్టీ రాష్ట్ర ప్రజల తరుపున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వం లో ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పక్షాన ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించాం. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని కేవలం తక్కువ మంది ఉన్న వర్గాలు ఇన్నాళ్లు రాజ్యాధికారం చెలాయించారు. 18 మున్సిపాలిటీలు, నల్గొండ కార్పొరేషన్ లో కత్తెర గుర్తు పై పోటీ చేస్తున్న సబ్బండ వర్గాల ప్రతినిధులను ఆదరించవలసిందిగా మెజార్టీ వర్గాలను కోరుతున్నాం. 78 ఏళ్ల నుండి మెజార్టీ ప్రజల పై కేవలం పిడికెడు మంది ఉన్న వర్గాలు అధికారం చెలాయించాయి. ఇప్పటికైనా మెజార్టీ ప్రజల పక్షాన మన ఓట్లు మనమే వేసుకోవాలని పిలుపునిస్తున్నాం. సబ్బండ వర్గాల ప్రజల పోరాటం తో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ గడిల పాలన తో ప్రజలకు అన్యాయం చేసింది. కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేయడమే కాకుండా మరోసారి రిజర్వేషన్ పేరుతో మోసం చేసింది. అగ్రవర్ణాల పరిపాలనలో నిత్య దోపిడి కొనసాగింది. బాత్రూమ్ నిర్మాణానికి 70 లక్షల రూపాయల ఖర్చు చేస్తూ బలహీన వర్గాల బాధలు మాత్రం పట్టించుకోవడం లేదు. విద్య, వైద్యం కూడా అగ్రవర్ణాల చేతిలో ఉండడం వల్ల బలహీన వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయి. విజ్ఞులైన మేధావులు కత్తెర గుర్తు మీద పోటీ చేస్తున్న అభ్యర్థులను ఆదరించాలని, ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లలో అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాం. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 48 వార్డులలో మా పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారు. అగ్రవర్ణ పార్టీలను పాతర వేసేలా పెద్ద ఎత్తున యువత మా పార్టీలో చేరుతున్నారు. 2028 లో జరిగే శాసనసభ ఎన్నికలలో బీసీ నే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్ట రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజా గౌడ్ , సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య , మహిళా అధ్యక్షురాలు కొన్నే మంజుల, ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్ కవిత , ఆత్మకూర్ మండల అధ్యక్షులు బోల్లే సైదులు, ఉమ్మడి నల్లగొండ సోషల్ మీడియా కన్వీనర్ సాయి, వినోద్, చారి, రఫీ,షఫీ, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మైలర్ దేవ్‌పల్లిలో భూగర్భ డ్రైనేజ్ పనుల కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పరిశీలన

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 28 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని విలేజ్‌లో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ వ్యవస్థ పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఢ ఎస్‌బి అధికారులు, పార్టీ నాయకులు, స్థానిక బస్తీ వాసులతో కలిసి పనుల పురోగతిని కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పనులన్నీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత కొరవడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతంగా పూర్తి చేసి, త్వరితగతిన డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, నోముల పవన్ యాదవ్, దేవులపల్లి దాసు, శ్రీకాంత్ రెడ్డి, నోముల కరణ్ యాదవ్, శంకర్ రెడ్డి, కోవాకుల బాబు, రవీందర్ రెడ్డి, పిల్లి శివ, గజ్జల సురేష్ ముదిరాజ్, దుర్గం రాజేష్ గౌడ్, రిషికాంత్ రెడ్డి, నోముల సంతు రాజు గౌడ్ అలాగే హెచ్ఎండబ్ల్యూఎస్ ఢ ఎస్‌బి లోక్నాథ్, జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, స్థానిక బస్తీ యువకులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గమ్యం చేరాలంటే విద్యార్థికి చదువే ఒక ఆయుధం

**దేవరకొండ జనవరి 28(వార్త వేదిక సూర్య):** బుధవారం చింతపల్లి మండలం పరిధిలోని వింజమూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్




ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనాలి వాటిని సహకారం చేసుకోవాలంటే కష్టపడి ఇష్టంగా చదివి పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని మనం గమ్యం చేరాలంటే మనకున్న ఆయుధం చదువని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ అందించడం జరుగుతుంది దీనిలో భాగంగా ఈ మెటీరియల్ ను నల్లగొండ రంగారెడ్డి మేడ్చల్ హైదరాబాద్ యాదాద్రి భువనగిరి లాంటి జిల్లాలో కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించడం గర్వంగా ఉందనీ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ అన్నారు అనంతరం విద్యార్థులు ఏకాగ్రతతో ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని ఆన్లైన్ గేమ్ లకు ఇతర విష సంస్కృతికి దూరంగా ఉంటూ తల్లిదండ్రుల శ్రమను వృధా పోకుండా పాఠశాలకు గ్రామానికి విద్యను బోధించే గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా జీవితాన్ని మలుచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు నేటి సమాజంలో చాలామంది చెడుకు తొందరగా ఆకర్షితులై బంగారు భవిష్యత్తును పాడు చేసుకునే పరిస్థితి నెలకొందని వాటన్నిటిని నియంత్రించాలంటే విద్యార్థి దశ నుండే మనం మారుతూ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత విద్యార్థుల పైన ఉందని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు అనంతరం పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు గార్ల చేతుల మీదగా విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ అందించడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు పిఆర్ఆర్ ఫౌండేషన్ నెంబర్ ఆరేకంటి మురళి పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ లక్ష్మణ్ మోహన్ లాల్ యాదగిరి విద్యార్థి విద్యార్థి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ స్వీకరణ కేంద్రంను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు**

**ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు**

**నల్లగొండ, జనవరి 28 (వార్తా వేదిక సూర్య):**

నల్లగొండ జిల్లాలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు -2026ను దృష్టిలో ఉంచుకొని, నల్లగొండ మున్సిపల్ కార్యా లయంలో పక్కన ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో అమలులో ఉన్న ఏర్పాట్లు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అనుసరిస్తున్న విధానం, ప్రవేశ?నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్లు, పోలీస్ బందొబస్త్, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు ప్రజల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.

నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందేనని, అనుమతి లేకుండా గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, జెండాలు, బ్యానర్లు ప్రదర్శించడం, ర్యాలీలు నిర్వహించడం వంటి చర్యలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా పటిష్టమైన పోలీస్ బందొబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, ప్రత్యేక గస్తీ బృందాల ఏర్పాటు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అవసరమైనప్పుడు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల పై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.





నామినేషన్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగా, పారదర్శకంగా, భయ రహిత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎన్నికల నియమాలను గౌరవించాలని ఆయన కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్.బి సీఐ రాము, 2 టౌన్ ఎస్ఐ సైదులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతిభావంతమైన సేవలకు యాదమ్మకు జిల్లా కలెక్టర్ చేత ప్రశంసాపత్రం

**మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 28 (వార్త వేదిక సూర్య):**

2025-26 సంవత్సరానికి గాను ప్రజారోగ్య రంగంలో ప్రతిభావంతమైన సేవలు అందించినందుకు మల్టీపర్పస్ హెల్త్ ఫీమేల్ అసిస్టెంట్ యాదమ్మను గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా మణికొండ ప్రాంతా




నికి చెందిన యాదమ్మను భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ నాయకులు కలిసి బుధవారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆమె చేస్తున్న నిస్వార్థ కృషిని కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో సేవలు కొనసాగించి ఇలాంటి మరిన్ని ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమెకు చిరు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, సోషియల్ మీడియా అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ మొహమ్మద్, కార్యదర్శి సుమనళిని, ఎస్.సి విభాగపు అధ్యక్షుడు యాలల కిరణ్, నాయకులు సముద్రాల రమేశ్, తిరుపతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## బండ్లగూడ జాగీర్‌లో ఘనంగా చీఫ్ మినిస్టర్ కప్-2025 క్రీడలు

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం**

మైలర్‌దేవ్‌పల్లి, జనవరి 28 (వార్త వేదిక సూర్య): బండ్లగూడ జాగీర్ పరిధిలోని సరస్వతి విద్యా పీఠంలో 'చీఫ్ మినిస్టర్ కప్ ? 2025' క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ఈ క్రీడా కార్యక్రమాలను ప్రారంభించి క్రీడాకారులకు



శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ) మరియు రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలు "గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయి విజేతల వరకు ఫ్రమ్ రూరల్ టు గ్లోబల్, క్రాఫ్టింగ్ ఛాంపియన్స్ " అనే నినాదంతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లా డుతూ, "యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంచుతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ, జనవరి 28 (వార్తా వేదిక సూర్య): ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నల్గొండలో తెలంగాణ ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (టి జి సి టి ఎ) 2026 సంవత్సరం టేబుల్ క్యాలెండర్ ను సంఘం కళాశాల యూనిట్ ప్రెసిడెంట్ పుష్పలత ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నల్గొండ



జిల్లా అధ్యక్షులు డాక్టర్ అనిల్ అబ్రహం మాట్లాడుతూ, అధ్యాపకుల అన్ని సమస్యల పట్ల సంఘం కృషి చేస్తుందని తెలిపారు. జిల్లా మహిళా సెక్రెటరీ డాక్టర్ డి మల్లీశ్వరి మాట్లాడుతూ, అధ్యాపకుల సర్వీసుకు సంబంధించి వారికి కావాల్సిన ఆర్థికపరమైన ప్రయోజనాలన్నింటిని సాధించడంలో తమ సంఘం ముందు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యూనిట్ సభ్యులు కొమ్ము నరేష్, డా.సాలయ్య, డాక్టర్ అమృత, వసంత అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రైమ్ 9టివి క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్**

దేవరకొండ జనవరి 28(వార్త వేదిక సూర్య): దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రైమ్ 9టివి క్యాలెండర్‌ను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, కేతావత్



భిల్యా నాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ పాల్వాయి స్రవంతి, , నేనావత్ కిషన్ నాయక్,గాజుల ఆంజనేయులు, నీల రవికుమార్, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ, రిపోటర్ వెంకటేష్, హరి నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ జనవరి 28(వార్త వేదిక సూర్య): ప్రతి ఒక్కరూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం డిండి మండలం దాసరి నెమలిపురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 39 వ బ్రహ్మో త్సవ వాల్ పోస్టర్లను దేవరకొండ మాజీ శాసనసభ్యులు మరియు నల్గొండ జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రఫియ బషీర్,దేవాలయ కమిటీ సభ్యులు గంగిడి కొండల్ రెడ్డి, మాధవ రెడ్డి,నరేందర్ రెడ్డి, శిరసనగండ్ల శ్రీనివాస్,దాసరి నెమలిపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాలయ్య గౌడ్,వార్డు సభ్యులు పాలకూర వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు




# ఐద్వా కేంద్ర కమిటీకి పాలడుగు ప్రభావతి ఎన్నిక

నల్లగొండ, జనవరి 28 (వార్తా వేదిక సూర్య): 25 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు హైదరాబాదు లో జరిగిన అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలల్లో కేంద్ర కమిటీకి సభ్యురాలుగా ఎన్నికైనట్లు పాలడుగు ప్రభావతి ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. 1992 సంవత్సరంలో సాక్షరత ఉద్యమ ప్రభావం తో ప్రజల్లో చైతన్యం తేవడానికి నా వంతు ప్రయత్నం చేయాలని ఉద్దేశంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగిన అక్షరాస్యత ఉద్యమంలో చురుకుగా పాల్గొని కళారూపాల ద్వారా ప్రజలకు చదువు అవసరం తెలియజేయడం జరిగిందని అన్నారు. తరువాత గ్రామీణ ప్రాంతాల్లో నూటికి 80% ఉన్న వ్యవసాయ కూలీల సమస్యలపైన పనిచేస్తున్న వ్యవ సాయ కార్మిక సంఘంలో చేరి కూలీ పోరాటాల ఉద్యమంలో విస్తృతంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత సమాజం లో సగభాగం ఉన్న స్త్రీలు దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు, విద్యా, వైద్యంలో అన్ని రంగాలలో వివక్ష గురవుతున్న పరిస్థితి చూసి మహిళల సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సంఘంలో



చేరి వారు నిర్వహిస్తున్న అనేక ఉద్యమాల్లో పాలు పంచుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయి నుండి ప్రారంభమైన ఉద్యమ ప్రస్థానం మండల కార్యదర్శిగా, జిల్లా కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షురా లుగా అవకాశం కల్పించిన ఐద్వా సంఘం నేడు హైదరాబాదులో జరిగిన జాతీయ మహాసభల్లో కేంద్ర కమిటీ సభ్యురాలిగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఇంకా పరిష్కారం కావలసి ఉన్నాయని అన్నారు. సమాజంలో నేటికీ పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, పర్యావరణ సంక్షోభం ఎదుర్కొంటుందని ఇవన్నీ మహిళలకు మరింత భారంగా మారాయని అన్నారు. మహిళలకు స్వంత ఆదాయం లేకపోవడం వల్ల కుటుంబ పరిస్థితుల్లో నిర్ణయ సామర్థ్యం తగ్గిపోతోందని తెలిపారు. నిరక్షరాస్యత ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యపై నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. మహిళపై హింస, లైంగిక దాడులు, గృహ హింస, వేధింపులు, అత్యాచారాలు హత్యలు వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ప్రధానంగా మహిళలు ఆరోగ్యం, పోషకాహార సమస్యలు, ప్రసూతి ఆరోగ్యం, పౌష్టికాహార లోపం వంటి అంశాలు అవసరమైన ప్రాధాన్యం పొందడం లేదని అన్నారు. ఇవి పరిష్కారం కావాలంటే మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ల అమలు చేయాలని అందుకు చట్టం కూడా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పాలకులు మద్యం, మత్తు పదార్థాలు నిషేధించక పోవడం వల్ల నూటికి 90 శాతం మహిళలపై వీటి వల్ల దాడులు జరుగు తున్నాయని ఎప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో నిషేధించాలని కోరారు. సినిమాలలో అశ్లీలత, సోషల్ మీడియాలో విచ్చలవిడితనం అరికట్టాలని, మహిళలను వ్యాపార ఆట వస్తువులుగా ప్రకటనలు కూడా నిషేధించాలని సూచించారు. మహిళా కేసులు కోర్టులలో వేలాదిగా పెండింగులో ఉంటున్నవని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి త్వరితగతిన పరిష్కారం చూపి నిందితులకు శిక్షలు వేసే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలి విబిజీరామ్ చట్టాన్ని తొలగించాలి, కులం పేరా, మతం పేరా స్త్రీలను రెండవ పౌరురాలుగా చూస్తున్న మత ఉన్మాదుల నుండి మహిళలను రక్షించు కోవడానికి ప్రతి మహిళ పోరాడాలని అందుకు రానున్న కాలంలో అన్ని వర్గాల మహిళలను సమీకరించి మరిన్ని ఉద్యమాలు చేపడతామని ప్రభావతి తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా నుండి కేంద్ర కమిటీ ఎన్నికైనా పాలడుగు ప్రభావతికి జిల్లా, మండల, గ్రామస్థాయి మహిళా సంఘ నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు.




# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం..

**- కంచర్ల భూపాల్ రెడ్డి**

నల్లగొండ , జనవరి 28 (వార్తా వేదిక సూర్య): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నల్గొండ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో నల్గొండ మున్సిపాలిటీని కాంగ్రెస్ పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నల్గొండను సుందర నగరంగా తీర్చిదిద్దామని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండను దత్తత తీసుకుని సమగ్ర అభివృద్ధి చేశారని కంచర్ల పేర్కొన్నారు. దాదాపు రూ.1300 కోట్లతో పట్టణంలో ఐటీ హబ్, మెడికల్ కళాశాల, రోడ్ల అభివృద్ధి, తాగునీరు, శానిటేషన్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ట్రాఫిక్ జంక్షన్ల నిర్మాణం జరిగిందన్నారు. కేటీఆర్ ప్రత్యేక చొరవతో వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నల్గొండ అభివృద్ధి చేశామని చెప్పారు. నల్గొండకు కార్పొరేషన్ అర్హత రావడమంటే అది పూర్తిగా బీఆర్ఎస్ చొరవ వల్లేనని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌ను మంత్రి క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఫ్లైఓవర్, ఔటర్ రోడ్డు పనుల కాంట్రాక్టర్లను బెదిరించి వసూళ్లు చేసి, ఆ డబ్బులతో స్కూల్ నిర్మించి తమ పేర్లు పెట్టుకున్నారని విమర్శించారు. ఎన్‌జీ కళాశాల అభివృద్ధికి రూ.36 కోట్ల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. కళాభారతి అభివృద్ధికి రూ.90 కోట్లు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధి పనులకు ఇప్పటివరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. నల్గొండ మున్సిపల్ అభివృద్ధికి బీఆర్ఎస్ పూర్తిగా కట్టుబడి ఉందని కంచర్ల స్పష్టం చేసారు. నల్గొండ అభివృద్ధికి ఇప్పటి వరకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని ఆర్అండ్‌బి మంత్రిని ప్రశ్నించారు.

అభ్యర్థుల జాబితా...

3, వ డివిజన్ పేర్ల మల్లేశ్వరి అశోక్ ఎస్సీ ఉమెన్.
7, వ డివిజన్.. మారగోని భవాని గణేష్... జనరల్ వుమెన్.
9 వ డివిజన్, బాణావతి దీప్లా నాయక్ ఎస్టీ జనరల్,
11 వ డివిజన్, దండంపల్లి సుజాత సత్తయ్య జనరల్ వుమెన్
13 వ, డివిజన్, గుండ్రెడ్డి రాధిక యుగంధర్ రెడ్డి జనరల్
15 వ డివిజన్ దొడ్డి రమేష్, ఎస్సీ జనరల్.
16 వ డివిజన్ ఏర్పుల తర్షణ రవి ఎస్సీ ఉమెన్.
17 వ డివిజన్ మందడి లిఖిత సైదిరెడ్డి జనరల్ వుమెన్.
20 వ డివిజన్ సిపిఎం.
21 వ డివిజన్ అఫ్జల్ ఖాన్ జనరల్
25 వ డివిజన్ మాతంగి ఉమాదేవి జనరల్ ఉమెన్
26 వ డివిజన్ నాజ్మీన్ బీసీ ఉమెన్.
27వ డివిజన్ షమీనా సుల్తానా, జమాల్ ఖాద్రి, బీసీ ఉమెన్.
31 వ డివిజన్ మిరియాల జ్యోతి స్వామి జనరల్ వుమెన్.
38 వ డివిజన్ అల్లి గౌతమి శివశంకర్ బీసీ ఉమెన్.
39 వ డివిజన్ అల్లి వేణు యాదవ్ బీసీ జనరల్.
42 వ డివిజన్ ఎం అనురాధ నాగరాజు జనరల్ వుమెన్.
47 వ డివిజన్, సింగం లక్ష్మి రామ్మోహన్ జనరల్ మహిళ..

ఈ ప్రెస్ మీట్ లో... ఎమ్మెల్సీ ఎం సి కోటి రెడ్డి, జెపి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నల్లగొండ మాజీ శాసనసభ్యులు నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి తో పాటు.రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, సింగం రామ్మోహన్,అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ మండలపార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, దేప వెంకటరెడ్డి, వంగాల సహదేవరెడ్డి,నార బోయిన బిక్షం, కత్తుల సంజీవ, సయ్యద్, జాఫర్, కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్, ఊట్కూరు సందీప్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం సభ్యుల ఎన్నిక


నల్లగొండ, జనవరి 28 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్, నల్గొండ వార్షిక నివేదిక సమావేశాలు సిఐటియు భవనంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకొన్నారు. నల్గొండ సబ్ యూనిట్ సెక్రటరీ సోమా స్వామి,అధ్యక్షుడు పాల్వాయి హరిప్రసాద్,కోశాధికారి పోలిశెట్టి జీవన్, ఉప అధ్యక్షులు నీలకంఠం శ్రీనివాస్,చింతపల్లి అనిల్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.





# బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన దేవరకొండ మున్సిపాలిటీ 5వ వార్డుకి చెందిన జక్కుల రాజేశ్వరి తోపాటు యాభై కుటుంబాలు**

దేవరకొండ జనవరి 28(వార్త వేదిక సూర్య): బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దేవరకొండ



మున్సిపాలిటీ 5వ వార్డుకి చెందిన జక్కుల రాజేశ్వరి తోపాటు యాభై కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ .రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధి, సంక్షేమం కుంటునపడ్డాయి అని ఆయన తెలిపారు.డైవర్షన్ పాలిటిక్స్ తో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రాజకీయ పబ్బం గడుపుతున్నాడు అని ఆయన అన్నారు.అతి తక్కువ సమయంలో ఇంత వ్యతిరేకత మూటకట్టుకున్న దిక్కుమాలిన సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.ఈ దేశంలో ఇన్ని తిట్లు తిన్న ఏకైక దరిద్రపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మార్పు మార్పు అంటూ నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేట ముంచిన దరిద్రపు పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన



తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మోసాలకు బలైపోయామని ఇప్పుడు ప్రజలందరూ బాధపడుతున్నారు అని ఆయన తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త పథకాలను ఇవ్వకపోవడమే గాక ఉన్న పథకాలను రద్దు చేసి పేదోల్ల పొట్టకొడుతుంది అని ఆయన తెలిపారు.ముందు చూపుతో బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది అని,బాలింతలకు ఆసరా ఇచ్చిన కెసిఆర్ కిట్ పథకాన్ని పూర్తిగా ఆపేసిన దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని ఆయన అన్నారు.దేశంలో గురుకుల విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెట్టిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అని



ఆయన తెలిపారు.చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చాకా దాని ఊసేలేకుండా చేశారు,తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన బతుకమ్మ పండుగకి కెసిఆర్ గారు అందించిన బతుకమ్మ చీరలను పేరుమార్చి ఇందిరమ్మ చీరలంటూ ఎన్నికల సమయంలో పంపిణీ చేస్తున్నారు.ఆడబిడ్డల, రైతన్నల శాపనార్థాలు ఈ రాష్ట్రానికి మంచిది కాదు అని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు ప్రజలకు భద్రత లేదు, రక్షణ లేదు అని ఆయన అన్నారు.ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ నాయకులు మీ ఇంటి చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.వారికి ఎన్నికలలో ఓట్లు సీట్లు తప్పా మన పేదప్రజల కష్టాలు, బాధలు పట్టవు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ పాల్వాయి స్రవంతి, కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరం,విరమోని అంజి గౌడ్, కేతావత్ రమేష్, పల్లా లోహిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు



## వేసవి తాపాన్ని తగ్గించే
# ప్రకృతి ప్రసాదాలు

రోజురోజుకూ ఎండల తీవ్రత పెరుగు తుండ డంతో ప్రజలు అల్లాడుతున్నారు. రెండ్రోజులుగా వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ ఉక్కపోత మాత్రం తగ్గలేదు. దీంతో ప్రజలు శీతలపానీయాల వైపు ఆసక్తి చూపారు. అయితే ఈ వేసవిలో కొబ్బరిబొం డాలు, నిమ్మరసం, పండ్లు తీసుకుంటేనే మేలని వైద్యులు సూచిస్తున్నారు. శీతలపానీయాల వల్ల తాత్కాలిక చల్లదనం అనిపించినప్పటికీ అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. ఈ వేస విలో అధికంగా కొబ్బరినీరు, నిమ్మరసంతో ఎండ వేడిని తరిమేయవచ్చని సూచిస్తున్నారు.



ఎండలు మండుతున్నాయి. ఎండలో తిరుగు తూ కాస్త పనులు చేసుకోవాలంటే శరీరానికి ఎం తో శక్తి అవ సరం. శరీరం తిరిగి శక్తి పుంజుకుని వేసవిని చల్లగా మార్చుకునేందుకు కొబ్బరినీరు దివ్య ఔషధంగా పని చేస్తుంది. కొబ్బరినీరు ఆరో గ్యంతోపాటు సౌందర్య రక్ష ణకు ఎంతో మేలు చే స్తుంది. దీంతోపాటు వేసవి కాలంలో చలువకు పుచ్చకాయలు, చల్లటి నీటికోసం కుండలకు ఆదర ణ పెరుగుతోంది. మండే ఎండల్లో ఉష్ణతాపాన్ని తగ్గించుకుని ఉల్లాసంగా ఉండేం దుకు ప్రజలు వివిధ రకాల జాగ్రత్తలు పాటిస్తుంటారు. అందులో కొబ్బరిబొండాలు, పుచ్చకాయలు ముందుం టాయి. అయితే వేసవిలో కొబ్బరిబొండాలు, పుచ్చకాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఒక్కో కొబ్బరి బొండం రూ. 20 25గా ధర పలుకుతోంది. లీటరు కొబ్బరినీళ్లు రూ. 70నుంచి రూ.120వరకు విక్రయి స్తున్నారు. ఇక పుచ్చకా యలను కిలో రూ.20 చొప్పున విక్రయిస్తు న్నారు. ఇక పేదోడి ఫ్రిజ్ కుండలకు కూడా గిరాకీ పెరిగింది. ఒక్కో కుండ రూ.180, కూజాలను రూ. 150వరకు విక్రయిస్తు న్నారు. బత్తాయి, ఆపిల్, సపోట, పైనా పిల్, ద్రాక్ష, చెరుకు రసాన్ని గ్లాస్ ఒక్కింటికి రూ.20లు చొప్పున వ్యాపారులు విక్రయి స్తున్నారు. రానున్న రోజుల్లో ఎండలు పెరగడంతో ధరలు పెరిగే అవకాశముంది.

### కొబ్బరినీటిలో ఔషధగుణాలు

- కొబ్బరినీటిలో కొలెస్ట్రాల్ శాతం తక్కు వగా ఉంటుంది.
- తరచూ తాగడం వల్ల శరీరంలోని చక్కెర స్థాయిని అదుపులో ఉంటుంది.
- కొబ్బరినీళ్లలో సోడియం తక్కువగా ఉంటుంది గనుక వాటిని తాగితే అతిసారం, గుండె సంబంధిత సమ స్యలు దూరమ వుతాయి.
- మొఖంపై మొటిమలు, నల్లటి మచ్చలు తగ్గాలంటే లేత కొబ్బరిగుజ్జును రాసుకుంటే ఫలితం వెంటనే తెలుస్తుంది.
- ప్రొటీన్ల లోపం ఉన్నవారికి కొబ్బరినీరు దివ్యఔష ధంగా పనిచేస్తాయి.
- కొబ్బరినీటిలో పసుపు, గంధం కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుంటే ము ఖం కాంతివంతంగా మెరిసిపోతుంది.
- కొబ్బరినీళ్లలో సుమారు 95శాతం నీళ్లు, కేవలం 2.8శాతం చక్కెర, 0.5శాతం వర కు లవణాలుం టాయి.
- ఫ్రక్టోజ్, సుక్రోజ్ అనేక పోషకపదార్థాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యాన్ని స్తాయి.



# మూత్రపిండాల్లో రాళ్లకు
# హోమియో చికిత్స

మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఈ మధ్య కాలంలో చాలా మందిలో కనిపిస్తున్న సమస్య. ఒక సర్వే ప్రకారం భారత్‌లోని పురుషుల్లో 10.6 శాతం, స్త్రీలలో 7.1 శాతం ఈ సమస్యతో బాధపడుతున్నారని తేలింది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, స్థూలకాయం వంటివి దీనికి ప్రధాన కారణాలు. మన శరీరం ఒక భారీ కర్మాగారం లాంటివి. ఇందులో నిరంతరం రకరకాల జీవక్రియలు జరుగుతుంటాయి. వీటిలో మూడు విసర్జక అవయవాలు కీలక పాత్ర పోషిస్తాయి. అవి మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, చర్మం. వీటిల్లో 90 శాతం మలినాలను విసర్జించేది మూత్రపిండాలే. కిడ్నీలు రక్తంలోని విష పదార్థాలను, అదనపు నీటిని క్రమంగా తొలగిస్తుంటాయి.

మన మూత్రపిండాలు రోజుకు 200 లీటర్ల రక్తాన్ని వడపోస్తాయి. నేటి ఆధునిక జీవన శైలిలో చాలామంది సరిపడా నీళ్లు కూడా తాగలేకపోతున్నారు. ఫలితంగా మూత్రపిండాల్లో రాళ్ల సమస్య పెరుగుతోంది. చాలా సందర్భాల్లో ఈ రాళ్లు చిన్నవిగా ఉండి, మూత్రంతో విసర్జింపబడతాయుయి. కొన్నిసార్లు రాళ్ల పరిమాణం పెద్దవిగా ఉండి, మూత్ర నాళాల్లో చిక్కుకుని తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి.

### కారణాలు

అధిక బరువు, ద్రవపదార్థాలు సరిపడా తీసుకోక పోవడం
మూత్రావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్
జన్యుపరమైన ఇన్‌ఫెక్షన్లు
ఎక్కువగా వేడి వాతావరణంలో ఉండటం
వంశపారంపర్యం కొన్ని రకాల మందుల వాడకం

### లక్షణాలు

పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి
నీరసం, వికారం, తీవ్రమైన జ్వరం
మూత్రంలో రక్తం పడటం (దీన్ని హిమచ్యూరియా అంటారు)
మూత్రంలో మంట, చీము రావడం

### జాగ్రత్తలు

నీటిని ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 4 లీటర్ల ద్రవ పదార్థాలు తీసుకోవాలి.

కిడ్నీలో ఆక్సెలేట్ రాళ్లు ఉంటే, ఆక్సలేట్ ఉండే పదార్థం, అంటే చాక్‌లెట్, పాలకూర, సోయా, ఎండు చిక్కుడు వంటివి తీసుకోకూడదు.

కాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. కాబట్టి అవి శరీరానికి అందేలా ఆహార నియమాలు పాటించాలి.

కూల్‌డ్రింక్‌లను అసలు ముట్టుకోకూడదు.

### నిర్ధారణ పరీక్షలు

కిడ్నీ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్, కిడ్నీ పరీక్ష
రక్త పరీక్ష, మూత్ర పరీక్ష

### హోమియో చికిత్స

హోమియోపతిలో శారీరక, మానసిక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లు తొలగించవచ్చు. రాళ్ల పరిమాణం, అవి ఏ వైపు ఏర్పడ్డాయో వంటి వివరాల ఆధారంగా మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా బెరిబెరి వల్గరీస్, సరసపరిల్ల, కలెబారియకార్బ్, పెరిర బ్రావ, కొలొసింత్ మందులను డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి.



# పసికందులు ఏడుస్తూనే ఉంటే.. ?

ప్రశ్న: మా బాబు వయసు నెల రోజులు. కానీ అందరు పిల్లల్లా పాలు తాగగానే పడుకోడు. ఏడుస్తూ ఉంటాడు. ఇలా రోజంతా ఎక్కువ సమయంపాటు ఏడుస్తూనే ఉంటాడు. రాత్రుళ్లు కొన్ని గంటలపాటే నిద్రపోతాడు. ఇది సహజమేనా, లేక బాబుకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉందని అనుకోవాలా?

కొందరు పసికందులు చక్కగా పాలు తాగు తారు. నిద్ర పోతారు. ఆడుకుంటూ ఉంటారు. ఇంకొందరు ఇందుకు భిన్నంగా ఆ పనులన్నీ సక్రమంగా చేస్తూ కూడా ఆపకుండా ఏడుస్తూ ఉంటారు. ఇందుకు ఎన్నో కార ణాలుంటాయి. పసికందులు ఆకలి వేసినప్పుడు, పక్క తడుపుకున్న ప్పుడు, చీమలు మొదలైన పురుగులు కుట్టిన ప్పుడు, చీకాకు కలిగిన ప్పుడు, విసుగు పుట్టిన ప్పుడు, అమ్మ అటెన్షన్ కోసం.... ఇలా పలు రకాల కార ణాల వల్ల ఏడుస్తారు. అయితే ఆ అవసరాలు తీరగానే వెంటనే ఏడుపు ఆపేస్తూ ఉంటారు. అలా కాకుండా అకా రణంగా పిల్లలు ఏడుస్తూ ఉన్నారంటే వాళ్ల సమస్యను 'కాలిక్ పెయిన్'గా అనుమానించాలి. పొట్టలో నొప్పి, కడుపులో గ్యాస్ చేరుకోవడం, తల్లిపాలు పడకపోవటం, లాక్టోజ్ ఇన్‌టాలరెన్స్ వల్ల ఇది వస్తుంది. ఇలాంటి కాలిక్ పెయిన్‌తోపాటు విరోచనాలు, వాంతులు కూడా కనిపిస్తే వెంటనే వైద్యులకు చూపించాలి. పాల అలర్జీ ఉంటే తల్లి పాలు, పోత పాలు మానేసి వైద్యులు సూచించిన మిల్క్ పౌడర్ వాడాలి. ఈ స్థితి కొన్ని నెలలపాటు వేధించి సర్దుకుంటుంది. అరుదుగా కొందరిలో కొన్నే ళ్లపాటు కొనసాగుతుంది. ఏదేమైనా పసి కందులు ఆపకుండా ఏడుస్తూ ఉంటే పిల్లల వైద్యులను సంప్ర తించటం అన్ని విధాలా శ్రేయస్కరం.

# వేసవిలో పిల్లలు చల్లగా!

**డాక్టర్! మా పాపకు నాలుగు నెలలు. ఎండ వేడి నుంచి పాపను ఎలా కాపాడుకోవాలి? ఎండదెబ్బ తగలకుండా ఉండాలంటే ఏం చేయాలి? అసలు వేసవిలో పసిపిల్లలకు ఎలాంటి సమస్యలు వస్తాయి?**

వేసవిలో పసిపిల్లలను ఎంతో జాగ్రత్తగా కాపాడుకో వాలి. పిల్లల చర్మం చాలా సున్నితం కాబట్టి, శరీరంలో నుంచి నీరు త్వరత్వరగా ఆవిరవుతూ ఉంటుంది. దాంతో పిల్లలు డీహైడ్రేష న్‌కు గురవుతూ ఉంటారు. శరీరం వేడె క్కిపోతుంది. కొంతమంది పిల్లలకు తల్లి పాలు సరిపోకపోవచ్చు. దాంతో బరువు కోల్పోతారు. ఈ కాలంలో పిల్లలు తమ శరీర బరువులో 10% కోల్పోతారు. అయితే బరువు 20% కంటే తగ్గితే ఆ ప్రభావం మూత్రపిండాల మీద పడుతుంది. శరీరంలో ఎలక్ట్రొలైట్లలో తరుగుదల ఏర్ప డుతుంది. సోడియం ఎక్కువై, మూత్రపిండాల సమస్యలు మొదలవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే తల్లులు



వైద్యుల సూచనల మేరకు పాల ఉత్పత్తి పెరిగేటట్టు మందులు వాడాలి, లేదా పాలకు ప్రత్యామ్నాయాలు పిల్లలకు వాడాలి. అయితే పిల్లలకు పాలు సరిపోతున్నాయో, లేదో గుర్తించాలంటే కొన్ని లక్షణాలను గమనించాలి. పిల్లలు 20%కి మించి బరువు తగ్గినా, ఎక్కువగా ఏడుస్తున్నా, తల్లి దగ్గర పాలు తాగిన తర్వాత కూడా ఏడుస్తున్నా, రోజుకి 7, 8 సార్ల కంటే తక్కువసార్లు మూత్రవిసర్జన చేస్తున్నా... ఆ పిల్లలు తల్లి పాలు సరిపోక డీహైడ్రేషన్‌కు గురయ్యారని గ్రహించాలి. అలాగే కొంతమంది పిల్లల్లో కామెర్లు కూడా కనిపిస్తాయి. ఇలాంటప్పుడు పిల్లలకు తల్లిపాలతో పాటు పోత పాలు కూడా తాగించాల్సి ఉంటుంది. ఈ జాగ్రత్తలతోపాటు ఇంట్లో చల్లని వాతావరణాన్ని సృష్టించాలి. ఏసిలు ఉంటే 28 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతకు సెట్ చేయాలి. ఏసి లేకపోతే తలు పులు, కిటికీలకు మ్యాట్స్, వట్టివేళ్ల చాపలు కట్టాలి. నీళ్లు నింపిన బక్కెట్లు గదిలో ఉంచాలి.

# ఎప్పుడు, ఏం తినాలి?

**ఆకలేసినప్పుడు, వీలు కుదిరినప్పుడు తింటూ ఉంటాం! కానీ అల్పాహారానికైనా, భోజనానికైనా నియమిత సమయాలు పాటించాలి. అప్పుడే ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.**



### ఉదయం అల్పాహారం

ఉదయం 7 నుంచి 8 గంటలలోపు తినేయాలి.

ఎటువంటి పరిస్థితుల్లోనూ 10 దాటిన తర్వాత అల్పాహారం తినకూడదు.

నిద్ర లేచిన అరగంటలోపే అల్పాహారం తీసుకోవాలి.

### మధ్యాహ్న భోజనం

12.30 నుంచి 2 గంటల్లోపు మధ్యాహ్న భోజనం ముగించాలి.

సాయంత్రం 4 తర్వాత తినకూడదు.

ఉదయం అల్పాహారానికి మధ్యాహ్న భోజనానికి మధ్య 4 గంటల విరామం మాత్రమే ఉండాలి.

### రాత్రి భోజనం

6 నుంచి 9 గంటల మధ్య ముగించాలి.

రాత్రి 10 దాటిన తర్వాత తినకూడదు.

## ఫిట్‌నెస్ కోసం
# డ్యాన్స్

వేడుకలు, సంతోషకరమైన సంద ర్భాల్లో మాత్రమే నలుగురు కలిసి చిందేయడం సహజం! కానీ ఇప్పుడు నిత్యం డ్యాన్స్ మంత్రాన్ని జపిస్తోంది నగర యువత. అదే మంటే అదొక ఫిట్‌నెస్ మంత్రగా చెబుతున్నారు. ఇల్లు, కార్యా లయం..పబ్‌లలో సైతం నృత్యంతో కసరత్తు చేస్తున్నారు. యోగా, జిమ్, జాగింగ్, వాకింగ్ లాగే ఇప్పుడు నృత్యం కూడా వ్యాయామ క్రియగా మారిపోయింది.

అబ్బాయిలు కండలు పెంచడానికి, అమ్మా యిలు అందమైన శరీరాకృతిని సొంతం చేసుకునేం దుకు చాలా వ్యాయామశాలలున్నా యి. ఎన్నో వ్యాయామ పద్ధతులూ ఉన్నాయి. కానీ జిమ్‌కెళ్లి బరు వులు ఎత్తుతూ, అద్దంలో పదే పదే కండలు చూసు కుంటూ చేయ డం బోరింగ్‌గా ఫీలయ్యే వారు...! పార్కులో రోజూ ఏం నడుస్తాం! అను కునేవారికి ఇప్పుడు డ్యాన్స్ ఫిట్‌నెస్ ఒక మంచి అవకాశంగా కనప డుతోంది. వ్యాయామం చేయాలనుకునేవారు, డ్యాన్స్‌ను ఇష్టపడేవారు ఎక్కువగా డ్యాన్స్ వ్యాయామాన్ని కోరుకుం టున్నారు. వాస్త వానికి ఈ పద్ధతి వ్యాయామం ఆరేళ్ల నుంచి పరిచయమైనా, ఇటీవల నగర యువత నోళ్లలో నానుతోం ది. కార్పొరేట్ ఉద్యో గులు, యువత, కుర్ర కారు డ్యాన్స్ వర్కవుట్లపై మక్కువ చూపు తున్నారు. సహజంగా యూత్ ట్రెండ్లన్నీ పాశ్చాత్య దేశాలనుంచి దిగుమతి చేసు కుంటామనే అపోహ ఉంది! కానీ ఈ డ్యాన్స్ వ్యాయామం మాత్రం పూర్తి గా మన దేశంలో మొదలైన ట్రెండ్. ఢిల్లీ, ముంబయి వంటి నగరాల్లో మొదలై, బెంగళూరు, చెన్నై, పుణె, హైదరా బాద్ నగరాల యువతను ఉర్రూతలూగిస్తోం ది. దాంతో ఇప్పుడు వెస్ట్రన్ డ్యాన్స్ ఇనిస్టిట్యూట్లన్నీ డ్యాన్స్ వ్యాయామ కేంద్రాలుగా మారాయి. డ్యాన్స్ మాస్టర్స్ ఫిట్‌నెస్ కోచ్‌ల అవతారం దాల్చారు.




### ఆదాయవనరుగా..!

మ్యూజిక్, డ్యాన్స్ కలగలసిన నృత్య ఫిట్‌నెస్ నేర్పించే వారికి ఇప్పుడు మంచి డిమాండే ఉంది. సిని మా, టీవీ రంగాల్లో కొరియోగ్రా ఫర్‌గా రాణించాలను కునే యువత ముఖ్యంగా డ్యాన్స్ ఫిట్‌నెస్ వర్క వుట్లు నేర్పించడాన్ని ప్రత్యేక ఆదాయ వనరుగా ఎంచుకుంటు న్నారు. డ్యాన్స్ వ్యాయమ కోచింగ్ సెంటర్లు నెలకు రూ1000 నుంచి రూ6000 వరకు ఫీజు వసూలుచేస్తున్నాయి. అవి నృత్య శిక్షకుడు, ప్రాంతం ఆధా రంగా ఫీజు ఉంటుంది. నలుగురితో కలిసి డ్యాన్స్ చేయడం వల్ల, సరదా గానూ, ఉల్లాసంగానూ ఉండటంతో సాధారణ వ్యాయా మాన్ని ఇష్టపడ నివారు సైతం, బృంద నృత్యవ్యాయామంపై ఆసక్తి చూపుతున్నారు.

### ఇవే డ్యాన్స్ వర్కవుట్లు

బాలీఫిట్‌నెస్, బోక్వా, మసాలా భాంగ్రా, బూట్ క్యాంప్, క్రాస్‌ఫిట్, జుంబా, ఎరోబిక్స్, సల్సా వంటి నృత్యరీతుల్ని ముఖ్యంగా ఫిట్‌నెస్ వర్క వుట్లుగా చేస్తున్నారు. వీటిలో ఒక్కో నృత్యం ఒక్కో రకంగా ఉంటుంది. పంజాబీ జానపద నృత్యం మసాలా భాంగ్రా. అధికబరువు తగ్గేందుకు, శరీరంలో ఎక్కువ కేలరీలు ఖర్చు అయేందుకు ఇది సరైన వ్యాయా మంగా చెబుతున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. శరీరాన్ని ఎల్, కే, ఓ ఆకారా లుగా వొంచుతూ చేసే వ్యాయామం బోక్వా. దీనిలో హోరెత్తే సంగీతం తోపాటు, దక్షిణాఫ్రికా నృత్య భంగిమలు ఉంటాయి. శరీర భాగాల్లో అస హజంగా పేరుకుపోయిన కొవ్వును కరిగించేందుకు బోక్వా ఉపకరి స్తుంది. వ్యాయామం శరీర, మానసిక ఆరోగ్యానికి చాలా మంచిది. కానీ ఆ వ్యాయామ శిక్షణ సరైన నిపుణుల వద్ద తీసుకోవాలి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## ఒత్తిడి తట్టుకుంటూనే ఉన్నా: తరుణ్ భాస్కర్

# పెళ్లి చూపుల నుంచి నేటి వరకు...

తెలుగు సినీ పరిశ్రమలో వైవిధ్యమైన సినిమాలతో అలరిస్తున్నవారిలో తరుణ్ భాస్కర్ ఒకరు. తన ప్రత్యేక కథా శైలి, వినూత్న ప్రయత్నాలతో ఆయనను 'స్టోరీ మేకర్'గా గుర్తిస్తారు. తాజాగా ఆయన దర్శకత్వంలో రూపొందిన 'ఓం శాంతి శాంతి శాంతిః' జనవరి 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తరుణ్ భాస్కర్ మీడియాతో తన ప్రయాణాన్ని పంచుకున్నారు. తరుణ్ తన కెరీర్ మొదటి సినిమాగా వచ్చిన 'పెళ్లి చూపులు' విజయాన్ని గుర్తు చేసుకుంటూ, 'ఆ విజయం నా కోసం ఎక్కువ ఒత్తిడిని తెచ్చింది' అని చెప్పారు. ఆ సమయంలో ఆయనకు ఎదురైన భయాలు, ఆందోళనలు, విజయంతో పాటు వచ్చిన బాధ్యతలన్నీ మామూలు అనుభవం కాదని అన్నారు. సినిమా రిలీజ్ సమయంలో హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైందని స్పష్టం చేశాడు. విజయాన్ని సులభంగా స్వీకరించడం, అపజయాన్ని అధిగమించడం నిజమైన విద్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సినిమాలో హీరోయిన్ గా ఈషా రెబ్బ నటించగా, యూత్ ఫుల్ ఎలిమెంట్స్, హ్యూమర్, సెంటిమెంట్ అన్నీ తగినంత మేళవించ బడ్డాయని తెలిసింది. తరుణ్ తన ప్రత్యేకమైన శైలిలో కథను రాసి, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని నిర్మాతలు తెలిపారు. కేవలం దర్శకుడిగా కాకుండా, నటుడిగా కూడా తన మార్క్ సినిమాలను కొనసాగిస్తూ, ప్రతి సినిమాతో లోకల్ కల్చర్ ను విశేషంగా ప్రతిబింబించాలనుకుంటున్నారని ఆయన చెప్పినారు. తరుణ్ భాస్కర్ ఈ ప్రయాణంలో ఒక బలమైన పాఠాన్ని అందించారు. విజయం వచ్చినా, విఫలం అయినా, దానిని తట్టుకోవడమే నిజమైన గెలుపు. 'పెళ్లి చూపులు' నాటి ఆందోళనల నుండి నేడు 'ఓం శాంతి శాంతి శాంతిః' వరకు ఆయన నిరంతర కృషి, క్రియేటివిటీ, ధైర్యం యువ దర్శకులకు మార్గదర్శకం. జనవరి 30న విడుదలయ్యే ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## అక్కకు తమ్ముడు రామ్‌చరణ్ గిఫ్ట్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు. సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు. తమ్ముడు చూపించిన ప్రేమపై మెగా డాటర్ ఫుల్ ఖుష్ అయింది. ఆమె చేసిన కామెంట్స్ కూడా ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ఓంశాంతి మూవీకి కపుల్స్‌కు ఆఫర్

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' సినిమా శుక్రవారం విడుదల కానుంది. గురువారం ప్రదర్శించనున్న పెయిడ్ ప్రీమియర్స్ టికెట్లపై చిత్ర బృందం.. కపుల్స్‌కు ఆఫర్ ప్రకటించింది. ఒక టికెట్ కొంటే మరొటి ఉచితంగా పొందచ్చని తెలిపింది. ప్రస్తుతానికి.. ఆంధ్రప్రదేశ్‌లో




ప్రీమియర్స్ ప్రదర్శించనున్న థియేటర్ల జాబితాను వెల్లడించింది. ఆ వివరాలివీ.. మరోవైపు, తక్కువ ధరకే తమ సినిమాని చూడొచ్చంటూ రెగ్యులర్ షో టికెట్లపై చిత్ర బృందం ఇప్పటికే ఆఫర్ ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.99 జీఎస్టీ; మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 జీఎస్టీ. అహంకారం కగిలిన భర్తకు భార్య ఎలా బుద్ధి చెప్పిందన్న కథాంశంతో దర్శకుడు ఏఆర్ సజీవ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. 'పెళ్లిచూపులు', 'ఈ నగరానికి ఏమైంది' తదితర చిత్రాలతో దర్శకుడిగా సత్తా చాటిన తరుణ్ భాస్కర్ హీరోగా నటించిన తొలి సినిమా ఇది.

## సుహాస్ మరో కామెడీ మూవీ హే భగవాన్

'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ్' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన్'తో మరోసారి నవ్వించడానికి సిద్ధమయ్యారు. గోపి అచంట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'రైటర్ పద్మభూషణ్' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథను



అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది.

ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది. ఒక రహస్యమైన 'ఫ్యామిలీ బిజినెస్' చుట్టూ తిరిగే ఈ కథలో ఆ వ్యాపారం ఏంటో ఎవరికీ చెప్పకూడదనే ఆసక్తికర నిబంధనతో సాగే తండ్రీకొడుకుల ప్రయాణం హిలేరియస్‌గా ఉండబోతోందని టీజర్ చూస్తే అర్థమవుతోంది. 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' తర్వాత సుహాస్ మరియు శివాని నాగరం ఈ చిత్రంతో మరోసారి జంటగా నటిస్తున్నారు. ఎలాగైనా నాన్న బిజినెస్‌ను తాను టేకప్ చేయాలని తాపత్రయ పడే పాత్రలో సుహాస్ నవ్వులు పూయిస్తున్నారు. 'ఎంతో మంది ఇళ్లలో దీపాలు వెలిగించాడండీ..' అనే డైలాగులతో పాటు శివాని నాగరం జోక్స్ ఆకట్టుకుంటున్నాయి.



## సెట్‌లో మమ్ముట్టికి సన్మానం

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టికి కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దాదాపు 40 ఏండ్లుగా సినిమా రంగంలో అతడు అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డును కేందప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ శుభసందర్భంగా ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'పాదయాత్ర' సినిమా షూటింగ్ సెట్స్‌లో చిత్ర బృందం మమ్ముట్టిని ఘనంగా సన్మానించింది. భారత ప్రభుత్వం 2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోనే మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను ఆయనకు ప్రకటించడంతో సెట్స్‌లో పండుగ వాతావరణం నెలకొంది. లెజెండరీ దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం సెట్స్‌లో యూనిట్ సభ్యులందరూ కలిసి మమ్ముట్టిని సత్కరించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మమ్ముట్టి మరియు అదూర్ గోపాలకృష్ణన్ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటం, అదే సమయంలో ఈ గౌరవం దక్కడం విశేషం. గతంలో 1998లో పద్మశ్రీ, 2022లో కేరళ ప్రభ పురస్కారాలు అందుకున్న మమ్ముట్టి ఇప్పుడు పద్మభూషణ్ గ్రహీతగా నిలిచారు.

## బోర్డర్-3 అనౌన్స్ చేసిన టీ సీరిస్

సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ.200 కోట్ల మార్కును అందుకుంది. దోసాంజ్ వంటి స్టార్లతో అలరిస్తున్న 'బోర్డర్ 2' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ ఓపెనింగ్ వీకెండ్ సక్సెస్ ఇచ్చిన ధీమాతోనే 'బోర్డర్ 3' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు.



ఈ మూడవ భాగంలో కూడా సన్నీ డియోల్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని సమాచారం ఉండగా.. మిగిలిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ అదే దేశభక్తిని వెండితెరపై ఆవిష్కరించి, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ

అయితే ఈ సినిమా సాధించిన భారీ విజయాన్ని పురస్కరించుకుని తాజాగా చిత్ర నిర్మాతలు 'బోర్డర్ 3' గురించి అధికారిక ప్రకటన చేశారు. టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్ మరియు జేపీ ఫిల్మ్స్ నుంచి నిధి దత్తా కలిసి ఈ ఐకానిక్ ఫ్రాంచైజీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేతులు కలిపారు. ప్రస్తుతం థియేటర్లలో సన్నీడియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్

పొందుతున్నామని, అందుకే ఈ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని 'బోర్డర్ 3'తో కొనసాగిస్తున్నామని నిర్మాతలు సగర్వంగా ప్రకటించారు.

## అల్లు అర్జున్, లోకేశ్ మూవీకి సోషల్ మీడియాలో ట్రెండ్

అల్లు అర్జున్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎఎ23గా ఇది ప్రచారంలో ఉంది. ఇంకా షూటింగ్ కూడా ప్రారంభం కాని ఈ సినిమా అప్పుడే సోషల్ మీడియాలో రికార్డును సొంతం చేసుకుంది. ఇటీవల ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ థీమ్ సాంగ్ విడుదల చేశారు. ఇప్పుడది సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఏకంగా ఈ థీమ్ సాంగ్‌పై ఇన్‌స్టాలో 3,55,000 రీల్స్ క్రియేట్ అయ్యాయి. కొన్ని రోజులుగా ట్రెండ్ అవుతోన్న వీడియోకు ఈ సాంగ్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో 13 రోజుల్లోనే లక్షల రీల్స్ ఈ పాటతో క్రియేట్ అయ్యాయి. అత్యధిక రీల్స్ పొందిన థీమ్ సాంగ్‌గా ఈ పాట రికార్డు నెలకొల్పింది. ఇప్పటికీ టాప్‌లో కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నారు. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయికగా కనిపించనున్నారు. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా అట్లీ దీని గురించి మాట్లాడుతూ.. అద్భుతమైన అవుట్‌పుట్ కోసం నిద్ర లేని రాత్రులు గడుపుతున్నట్లు చెప్పారు. అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**